గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఏ.వి.శేషసాయి

ఎ.ఎస్.ఏం.పి.నెం.1521 మరియు 1522/2016

మరియు

అప్పీలు సూట్ నెం.427/2016

ఉత్తర్వు:

ఏ.ఎస్.ఏం.పి.నెం.లు.1521 మరియు 1522/2016 అను దరఖాస్తులు, దరఖాస్తులుతోపాటు వేసిన రాజీ పత్రమును నమోదును ప్రార్ధించుచూ దాఖలు చేయబడినది పేర్కొన్న దరఖాస్తులకు కక్షిదారుల ద్వారా ప్రమాణ పత్రముల ద్వారా బలపర్చబడినవి. పేర్కొన్న రాజీ పత్రములోని షరతులు మరియు నిబంధనలు క్రింది విధంగా చదువబడును:

> *ఎ) "తేదీ.26-04-2016న అమలు చేయబడిన డిక్రీతో దావా ఓ.ఎస్.నెం.27/2012ను, అప్పీలుదారుడు రూ.12,50,000/లు ( పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) మొత్తమును ప్రతివాదికి చెల్లించునట్లు పూర్తియైన మరియు అంతిమ పరిష్కారముగా, అప్పీలుదారుడు మరియు ప్రతివాది పరిష్కరించుకొనినారనియు,*
>
> *బి) అప్పీలుదారుడు పేర్కొన్న మొత్తమును చెల్లించుటకు అంగీకరించినట్లు మరియు తేదీ.26-04-2016న ఓ.ఎస్.నెం.27/2012లో డిక్రీయైన,మిగతా డిక్రీటల్ మొత్తమును*

*వదులుకొనుటకు ప్రతివాది అంగీకరించేననియు,*

*సి) 04-07-2016, ఓ.ఎస్.నెం.27/2012లో జమ చేయుటకు,అప్పీలుదారుడు ఇంతకుముందే రూ.9,31,266/- లమొత్తమును జమ చేసెను. చెప్పిన మొత్తమును, ప్రతివాది తీసుకొనుటకు అర్హురాలు*

*డి) రాజీ డిక్రీ తేదీ నుండి, మిగతా మొత్తమును రూ.3,18,734/- అప్పీలుదారుడు, 6 నెలల లోపుగా చెల్లించవల్సియుండును.*

*ఇ) ఆరు నెలలలోగా, రూ.3,18,734/- మొత్తమును అప్పీలుదారుడు చెల్లించుటలో విఫలమైన సందర్భంలో, దానిని పొందుటకు, కోర్టులో ప్రతివాది, అమలు జరుపు చర్యలు చేపట్టుటకు స్వేచ్ఛ ఇవ్వబడినది*

*ఎఫ్) అప్పీలుదారుడు మరియు ప్రతివాది పైన చెప్పిన షరతులు మరియునింబంధనలకులోబడి ఉండవలెను*

**2.** కక్షిదారులు హాజరైనారు మరియు న్యాయవాదులచే గుర్తించబడినారు. మరియు, కక్షిదారులు వారికి చెందిన ఆధార్ కార్డులను వారి గుర్తింపుకు ఆధారంగా ప్రవేశ పెట్టినారు.

పైన చెప్పిన రాజీ ఇందుమూలంగా రికార్డు చేయబడినది.

3. అందు వలన, దరఖాస్తుతో పాటుగా వేయబడిన రాజీ పత్రము ప్రకారంగా డిక్రీ ఉండును.రాజీపత్రములోని షరతులకు లోబడి, డిక్రీని రూపొందించాలని ఆఫీసును ఆదేశించబడినది. ప్రస్తుత రాజీ డిక్రీ ప్రకారంగా క్రింది కోర్టు వారు యొక్క డిక్రీ సవరించబడినది.

4. రాజీ డిక్రీ దృష్ట్యా, ఏ.ఎస్.నెంబరు.427/2016 కూడా పరిష్కరించబడినది. అక్రమంలో, ఇతర పిటిషనులు పెండింగులో ఉంటే అవి ముగించబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

న్యాయమూర్తి ఎ.వి.శేష సాయి

తేదీ. 08-08-2016